TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ ఎడిటర్: వరుదు సుజాత సంపుటి:-1 సంచిక:-155 పేజీలు:-4 ఆదివారం 17-05-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి


- ప్రధాని మోదీకి తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత లేఖ
- కేంద్ర మంత్రివర్గం నుంచి బండి సంజయ్‌ను తొలగించాలని డిమాండ్
- కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడమే ఇందుకు కారణం
- హోం శాఖ మంత్రిగా ఉంటే దర్యాప్తు ప్రభావితమవుతుందని ఆరోపణ
- నిష్పక్షపాత విచారణ కోసం బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కె. కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ప్రధాని మోదీకి ఒక లేఖ రాశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడమే కవిత డిమాండ్‌కు ప్రధాన కారణం. "కేంద్ర మంత్రివర్గ కూర్పుకు - మిగతా 2 లో

## 'మీరు ఇలాగే చేస్తే భద్రతా సిబ్బంది గన్ తీయాల్సి వస్తుంది'

ఢిల్లీలో జర్నలిస్టుకు రష్యా మంత్రి వార్నింగ్



- ఢిల్లీలో మీడియా సమావేశంలో రష్యా మంత్రి సెర్గీ లావ్‌రోవ్ ఆగ్రహం
- ఫోన్‌తో అంతరాయం కలిగించిన జర్నలిస్టుపై తీవ్ర వ్యాఖ్యలు
- భద్రతా సిబ్బంది గన్ తీస్తారని హెచ్చరించిన లావ్‌రోవ్

బ్రిక్స్ సదస్సు కోసం భారత్‌లో పర్యటిస్తున్న రష్యా విదేశాంగ మంత్రి ప్రధాని మోదీతో భేటీ అయి ద్వైపాక్షిక అంశాలపై చర్చలు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ భారత పర్యటనలో ఒక అనూహ్య ఘటన - మిగతా 2 లో

## 'ఇన్‌స్టాగ్రామ్ అమ్మాయిల కోసమే'

ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు



- సోషల్ మీడియాలోని వైరల్ థ్రెడ్‌పై మస్క్ కామెంట్
- మగవాళ్లు ఇన్‌స్టా వాడకంపైనా అనుచిత వ్యాఖ్యలు
- తీవ్రస్థాయిలో మండిపడుతున్న నెటిజన్లు

ఇన్‌స్టాగ్రామ్‌పై ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆ వేదిక కేవలం అమ్మాయిల కోసమేనంటూ సోషల్ మీడియాలో - మిగతా 2 లో

## భోజ్‌శాల తీర్పు బాబ్రీ మసీదు తీర్పులాంటిదే

- భోజ్‌శాల తీర్పు బాబ్రీ మసీదు తీర్పును పోలి ఉందన్న ఒవైసీ
- ఇది కూడా నమ్మకం ఆధారంగానే ఇచ్చిన తీర్పు అని విమర్శ
- ప్రార్థనా స్థలాల చట్టాన్ని, చారిత్రక ఆధారాలను హైకోర్టు విస్మరించిందని ఆరోపణ
- మోదీ ప్రభుత్వం, ఏఎస్ఐ కుమ్మక్కయ్యాయని వ్యాఖ్యలు
- ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశాభావం



మధ్యప్రదేశ్‌లోని భోజ్‌శాల-కమల్ మౌలా మసీదు సముదాయాన్ని ఆలయంగా ప్రకటిస్తూ ఆ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు బాబ్రీ మసీదు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పోలి ఉందని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఈ తీర్పు పూర్తిగా తప్పులతో కూడుకున్నదని, అనేక ప్రాథమిక వాస్తవాలను న్యాయస్థానం విస్మరించిందని ఆయన ఆరోపించారు. - మిగతా 2 లో

## ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్

# సర్కార్ గుడ్‌న్యూస్

- వారంలో ఐదు రోజులే పనిదినాలు?
- తెలంగాణ సర్కార్ ప్రభుత్వ ఉద్యోగులకు అదిరిపోయే శుభవార్త చెప్పేందుకు సిద్ధమైంది.
- వారంలో ఐదు రోజులు మాత్రమే పనిదినాలు దిశగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది
- రేవంత్ సర్కార్ ప్రభుత్వ ఉద్యోగులకు అదిరిపోయే శుభవార్త



2లో

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కేంద్రం ఇచ్చిన పిలుపు మేరకు ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా వారంలో ఐదు రోజులు పనిదినాలను అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు కోరాయి.

## విదేశాల్లో ఉన్న విషయాన్ని మర్చిపోయా

సొంత దేశంలో ఉత్సవానికి హాజరైనట్టుగా ఉంది: మోదీ



- నెదర్లాండ్స్ లోని ది హేగ్ లో ప్రవాస భారతీయుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మోదీ
- ఆర్థిక, సాంకేతిక రంగాలలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్య
- సెమీకండక్టర్ల తయారీ రంగంలో వేగంగా ముందడుగు వేస్తున్నామన్న ప్రధాని

భారతదేశం ప్రస్తుతం ఆర్థిక, సాంకేతిక రంగాలలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని మోదీ అన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో భాగంగా 'ది హేగ్' - మిగతా 2 లో

## మళ్లీ యుద్ధానికి సిద్ధమవుతున్న ట్రంప్


వచ్చే వారంలో ఇరాన్‌పై భీకర దాడులు?



- చర్చలు విఫలమైతే మళ్లీ వైమానిక దాడులు
- ప్రణాళికలు సిద్ధం చేస్తున్న పెంటగాన్
- ఇజ్రాయెల్‌తో కలిసి ఉమ్మడి సైనిక విన్యాసాలు
- 'న్యూయార్క్ టైమ్స్' సంచలన కథనం

చైనా పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగొచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ విషయంలో కీలక నిర్ణయం తీసుకోబోతున్నారని సమాచారం. ఆ దేశంతో నెలకొన్న ఉద్రిక్తతలను సైనిక బలంతోనే పరిష్కరించేందుకు వైట్ హౌస్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై తిరిగి వైమానిక దాడులు చేయాలని పెంటగాన్ వ్యూహాలు రచిస్తున్నట్లు ప్రముఖ పత్రిక 'న్యూయార్క్ టైమ్స్' పేర్కొంది. - మిగతా 2 లో

## పూర్వ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తొలి చైర్మన్, జస్టిస్ డాక్టర్ జి. చంద్రయ్య నిర్యాణం



With heavy hearts, we sadly announce the passing of

Dr. Justice G. Chandraiah

He left us on May 16th, 2026 at 1:57 AM

He is no more with us. We have lost a remarkable soul, a guiding light, and a legacy that will live on in our hearts forever.

A LIFE OF HONOR. A LEGACY OF JUSTICE.

His wisdom inspired us. His integrity guided us. His love united us. *He will be deeply missed and forever remembered.*

TO OUR FAMILY AND FRIENDS

Thank you for your love, prayers, and support during this difficult time. We appreciate your thoughts and presence as we remember and honor his life.

**నిజం న్యూస్ హైదరాబాద్, మే 16:** జస్టిస్ డాక్టర్ జి.చంద్రయ్య ఈరోజు (శనివారం) తెల్లవారుజామున 16 మే 2026న జూబ్లీహిల్స్ లోని అపోలో ఆసుపత్రిలో కన్నుమూశారు. ఆయన కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. చంద్రయ్య కి ఒక కొడుకు ప్రశాంత్ (యూఎస్ఏ లో ఉన్నారు) ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో ఆయన మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆయన అంత్యక్రియలు రేపు (ఆదివారం) మధ్యాహ్నం హైదరాబాదులో మహాప్రస్థానంలో జరగవచ్చు. ఆయన మృతి పట్ల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ , దళిత బహుజన సంఘాలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాలు, ప్రజా సంఘాలు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశాయి. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఆయన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యుడు. ఆయన 6 డిసెంబర్ 2024న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్మార కోపన్యాసం చేశారు. తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ గా మంచి పేరు సంపాదించారు. ఆయన క్రింది స్థాయి నుంచి అంచలంచలుగా ఎదిగి వచ్చారు. పూర్వ ఆదిలాబాద్ జిల్లాకు చెందినవారు. తెలంగాణ రాష్ట్రం నుంచి హైకోర్టుకు ఎదిగిన దళిత వర్గాలకు చెందిన మొట్టమొదటి న్యాయమూర్తిఆయనకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. మంచి వక్త. అనేక సాహితీ సాంస్కృతిక సంఘాలతో, దళిత వర్గాలకు చెందిన సంస్థలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకునేవారు. ఏజిపి, జిపిగా కూడా పనిచేశారు. అజాత శత్రువు, స్నేహశీలి, పదవి రీత్యా హోదా రిత్యా గర్వం, అహంభావం లేని వ్యక్తి. ఆయనను కాకి మాధవరావు చైర్మన్ గా ఉన్న ఎస్సీ ఎస్టీ ఆఫీసర్స్ ఫోరం వారు ఘనంగా సన్మానించారు. ఆయన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 14 ఏప్రిల్ న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్మారకోపన్యాసం కూడా చేశారు . ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, లా పూర్తి చేశారు. యూనివర్సిటీ నుంచి న్యాయ శాస్త్రంలో పి.హెచ్.డి పట్టా అందుకున్నారు.

## పవన్ పార్టీ పెట్టింది సీఎం అవ్వడనికి కాదు

ఆ విషయం మాకు ఎప్పుడో తెలుసు: అంబటి రాంబాబు



- నటుడు విజయ్‌తో పోలికపై స్పందించిన పవన్ కల్యాణ్
- ఒంటరిగా పోటీ చేస్తే ఓడించారని పవన్ వ్యాఖ్య
- పవన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన అంబటి రాంబాబు
- పవన్ పార్టీ పెట్టింది సీఎం అవ్వడానికి కాదన్న అంబటి
- ప్రజలకు ఇప్పుడే నిజం తెలుస్తోందంటూ విమర్శ

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేత అంబటి రాంబాబు ఘాటు విమర్శలు చేశారు. - మిగతా 2 లో

## ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మహిళలు దుర్మరణం



- కాకినాడ పరిధిలోని కొవ్వూరు బ్రిడ్జి సమీపంలో ప్రమాదం
- రోడ్డు దాటుతున్న మహిళలను ఢీకొట్టిన టిప్పర్
- అక్కడికక్కడే నలుగురు మహిళలు దుర్మరణం
- వాహనాన్ని వదిలేసి పరారైన డ్రైవర్
- మహిళల మృతి తనను కలచివేసిందన్న లోకేష్

కాకినాడ రూరల్ పరిధిలోని కొవ్వూరు బ్రిడ్జి సమీపంలో ఈ ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం - మిగతా 2 లో

# నా జీవితాశయం ఇదే

ఈ నాలుగు కార్యక్రమాలే నా ప్రాధాన్యం: సీఎం చంద్రబాబు

- పరిశుభ్రత, పేదరిక నిర్మూలన, జనాభా పెరుగుదల, భూ రికార్డుల ప్రక్షాళనే తన ప్రాధాన్యతలని స్పష్టం చేసిన సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు
- ఉత్తరాంధ్ర నుంచి వలసలు పోవద్దు, ఉత్తరాంధ్రకే వలసలు రావాలన్నదే తన సంకల్పమని వెల్లడి
- గత ప్రభుత్వ పాలనను 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణిస్తూ, విధ్వంసానికి, అభివృద్ధికి ఉన్న తేడాను గమనించాలని ప్రజలకు పిలుపు
- నరసన్నపేట నియోజకవర్గానికి పలు అభివృద్ధి పనులను మంజూరు చేస్తూ వేదికపై నుంచే హామీ



2లో

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రభుత్వ దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. తన మనసుకు దగ్గరైన నాలుగు కార్యక్రమాలే రాష్ట్ర భవిష్యత్తుకు మూలస్తంభాలని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా మార్చే 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర', పేదలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలు, జనాభా సమతుల్యత, భూ రికార్డుల ప్రక్షాళన తన జీవితాశయమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' అనే కొత్త కార్యక్రమాన్ని

## ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మహిళలు దుర్మరణం

మొదటిపేజీ తరువాయి – చీడగ గ్రామానికి చెందిన కొందరు మహిళా కూలీలు ఉపాధి హామీ పనుల కోసం కాలినడకన రోడ్డు దాటుతుండగా, కాకినాడ వైపు నుంచి అత్యంత వేగంగా, నిర్లక్ష్యంగా దూసుకొచ్చిన ఒక టిప్పర్ లారీ వారిని బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో తీవ్ర రక్తస్రావమై సత్యవతి, కృష్ణవేణి, చిట్టెమ్మ, అన్నవరం అనే నలుగురు మహిళా కూలీలు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే టిప్పర్ లారీ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యాడు. ఈ ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం ఉదయాన్నే ఉపాధి పనులకు వెళుతూ నలుగురు మహిళా కార్మికులు ఇలా దుర్మరణం పాలవ్వడం తనను ఎంతగానో కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మంత్రి, కూటమి ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరు కూలీలను కాకినాడ సర్వజనాస్పత్రికి తరలించగా, వారికి మెరుగైన అత్యవసర వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కాగా, ఈ ఘటనపై కేసు నమోదు చేసిన కాకినాడ రూరల్ పోలీసులు పరారైన లారీ డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.ఐ

## పవన్ పార్టీ పెట్టింది సీఎం అవ్వడనికి కాదు

మొదటిపేజీ తరువాయి – పవన్ తన పార్టీని సీఎం అవ్వడానికి పెట్టలేదని, మరొకరిని సీఎం చేయడానికి పెట్టారని తమకు ఎప్పటినుంచో తెలుసంటూ ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా అంబటి ఈ వ్యాఖ్యలు చేశారు. తమిళ నటుడు విజయ్ ఇటీవల రాజకీయాల్లోకి వచ్చి ఒంటరిగా పోటీ చేసి గెలిచిన నేపథ్యంలో, పవన్ కూడా అలాగే గెలవాల్సిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చపై జనసేనాని స్పందించారు. విజయ్‌తో తనకు పోలిక లేదని, గతంలో తాను ఒంటరిగా రెండు చోట్ల పోటీ చేస్తే ప్రజలు ఓడించారని గుర్తుచేశారు. అందుకే పొత్తులతో వెళ్లాల్సి వచ్చిందని ఆయన వివరించారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలనే అంబటి రాంబాబు ఆయుధంగా చేసుకున్నారు. "మీరు సీఎం కావాలని కాదు, ఎవరో సీఎం కావాలని పార్టీ పెట్టారని మాకు ఎప్పుడో తెలుసు. కానీ ఆ విషయం ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది" అని అంబటి వ్యాఖ్యానించారు. పవన్ స్వయంగా తన ఓటమిని, పొత్తుల అవసరాన్ని అంగీకరించడంతో, ఆయన రాజకీయ లక్ష్యంపై అంబటి పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలతో ఏపీ రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం మొదలైంది.

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి

మొదటిపేజీ తరువాయి – సంబంధించిన చట్టపరమైన నైతికత, ప్రజా విశ్వాసం వంటి కీలక అంశాలను మీ దృష్టికి తీసుకువచ్చేందుకే ఈ లేఖ రాస్తున్నాను" అని కవిత ప్రధానిని ఉద్దేశించి పేర్కొన్నారు. చట్టాన్ని అమలు చేసే యంత్రాంగాలపై అధికారం కలిగిన హోం శాఖ వంటి అత్యంత కీలకమైన శాఖలో బండి సంజయ్ కొనసాగడం వల్ల కేసు దర్యాప్తు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్‌పై లైంగిక దాడి ఆరోపణలకు సంబంధించిన ఈ కేసులో దర్యాప్తు, తదుపరి విచారణ పూర్తి స్వాతంత్ర్యంతో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని కవిత తన లేఖలో నొక్కిచెప్పారు. న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని కాపాడాలంటే, ఈ కేసుపై ఎలాంటి రాజకీయ ప్రభావం ఉండకూడదని ఆమె అభిప్రాయపడ్డారు. "అందువల్ల ఈ కేసులో విచారణ పూర్తయ్యే వరకు బండి సంజయ్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుంచి తొలగించాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను" అని కవిత కోరారు. ఈ చర్య ద్వారా మైనర్ల భద్రతకు, న్యాయానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న బలమైన సందేశం ప్రజల్లోకి వెళుతుందని ఆమె పేర్కొన్నారు. 17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 8న బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

## విదేశాల్లో ఉన్న విషయాన్ని మర్చిపోయా

మొదటిపేజీ తరువాయి – నగరంలో ఏర్పాటు చేసిన ప్రవాస భారతీయుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశం సాధిస్తున్న డిజిటల్ ప్రగతిని, ప్రవాస భారతీయుల సేవలను ఆయన కొనియాడారు. ప్రస్తుతం డిజిటల్ చెల్లింపుల రంగంలో భారతదేశం ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని ప్రధాని గర్వంగా ప్రకటించారు. దేశంలో ఇప్పుడు నెలకు ఏకంగా 20 బిలియన్ డాలర్ల మేర డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయని వెల్లడించారు. సాంకేతిక రంగంలో మన దేశం ఎంతో ప్రగతి సాధించిందని చెప్పారు. ఒకప్పుడు భారత్‌లో కేవలం 4 యూనికార్న్ స్టార్టప్ సంస్థలు మాత్రమే ఉండేవని, కానీ నేడు వాటి సంఖ్య 100కు చేరిందని గుర్తుచేశారు. భవిష్యత్తు సాంకేతికతకు అత్యంత కీలకమైన సెమీకండక్టర్ల తయారీ రంగంలోనూ భారత్ వేగంగా ముందడుగు వేస్తోందని, దానికి సంబంధించిన పనులు క్షేత్రస్థాయిలో చురుగ్గా సాగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్‌లో ఉన్న భారతీయుల ప్రేమ, ఉత్సాహాన్ని చూస్తుంటే తాను విదేశంలో ఉన్నాననే సంగతి మర్చిపోయానని, సొంత దేశంలో ఏదో ఉత్సవానికి హాజరైనట్లు అనిపిస్తోందని ప్రధాని భావోద్వేగానికి లోనయ్యారు. నెదర్లాండ్స్ నాయకత్వం ఎప్పుడు కలిసినా అక్కడి భారతీయ సమాజం చూపిస్తున్న ప్రతిభను, క్రమశిక్షణను ప్రశంసిస్తూనే ఉంటుందని చెప్పారు. తరాలు మారి, దేశాలు మారినా భారతీయులు తమ కుటుంబ విలువలను, సాంప్రదాయాలను ఎప్పటికీ వదులుకోలేదని కొనియాడారు. ప్రపంచంలో ఎన్నో సంస్కృతులు కాలగర్భంలో కలిసిపోయినప్పటికీ, భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ ప్రవాసుల హృదయాల్లో బలంగా సజీవంగా ఉండనడానికి ఈ సభే నిదర్శనమన్నారు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడి దేశంలో దశాబ్దాల తర్వాత ఒక సంపూర్ణ మెజారిటీ కలిగిన స్థిరమైన ప్రభుత్వం ఏర్పడిందని ప్రధాని గుర్తుచేశారు. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయులు తనపై ఉంచిన నమ్మకమే దేశాభివృద్ధి కోసం తనను ఆగనివ్వకుండా, అలసిపోనివ్వకుండా ముందుకు నడిపిస్తోందని మోదీ ఎమోషనల్ అయ్యారు.

## పార్టీలో ఉండాలనుకునే వారు ఉండొచ్చు

మొదటిపేజీ తరువాయి – అంతర్గత విభేధాలు తలెత్తాయనే ఊహాగానాలు వినిపించాయి. ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. పార్టీలో ఉండాలనుకునే వారు ఉండవచ్చని, వద్దనుకునే వాళ్ళు వెళ్ళిపోవచ్చని ఆమె స్పష్టంగా చెప్పినట్లు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులతో కాళీఘాట్‌లోని తన నివాసంలో మమతా బెనర్జీ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ పార్టీ తిరిగి పుంజుకుంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ మారాలనుకునే వారిని వెళ్ళనీయండని, కానీ పార్టీని కొత్తగా నిర్మిస్తానని ధీమా వ్యక్తం చేశారు. దెబ్బతిన్న పార్టీ కార్యాలయాలను పునర్నిర్మించాలని సూచించారు. వాటికి రంగులు వేద్దామని, అవసరమైతే తాను కూడా వేస్తానని తెలిపారు. టీఎంసీ ఎప్పటికీ తలవంచదని అన్నారు. ప్రజల తీర్పును వారు దొంగిలించారని విమర్శించారు.



## 'మీరు ఇలాగే చేస్తే భద్రతా సిబ్బంది గన్ తీయాల్సి వస్తుంది'

మొదటిపేజీ తరువాయి – చోటుచేసుకుంది. ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో పదేపదే అంతరాయం కలిగించిన ఓ జర్నలిస్టుపై ఆయన తీవ్రంగా స్పందించారు. "మీరు ఇలాగే చేస్తే భద్రతా సిబ్బంది గన్ తీయాల్సి వస్తుంది" అని హెచ్చరించడం సంచలనంగా మారింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బ్రిక్స్ దేశాల సదస్సులో పాల్గొనేందుకు ఢిల్లీ వచ్చిన లావ్‌రోవ్, మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానమిస్తుండగా ఈ ఘటన జరిగింది. సమావేశం జరుగుతుండగా ఓ జర్నలిస్టు ఫోన్‌లో మాట్లాడుతుండటంతో పలుమార్లు అంతరాయం కలిగింది. దీంతో లావ్‌రోవ్ మొదట మర్యాదపూర్వకంగా, "దయచేసి మమ్మల్ని వదిలేయండి. మీరు గానీ, మీ ఫోన్ గానీ బయటకు వెళ్లాలి" అని సూచించారు. అయినప్పటికీ సదరు జర్నలిస్టు మళ్లీ ఫోన్‌లో మాట్లాడటంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "నేను జోక్ చేయడం లేదు. మీరు మీ ఫోన్ కింద పెట్టకపోతే, వాళ్లు గన్ తీస్తారు" అని గట్టిగా హెచ్చరించారు. ఈ ఘటన పక్కన పెడితే, లావ్‌రోవ్ తన పర్యటనలో భాగంగా పలు ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. గురువారం ఆయన ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ద్వైపాక్షిక సంబంధాలతో పాటు ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణలపైనా చర్చించినట్లు తెలుస్తోంది. 2025 డిసెంబర్‌లో ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరిగిన 23వ వార్షిక సదస్సు తర్వాత భారత్-రష్యా సహకారంలో సాధించిన పురోగతిని లావ్‌రోవ్ ప్రధానికి వివరించినట్లు పీఎంవో కార్యాలయం ఒక ప్రకటనలో

# నా జీవితాశయం ఇదే..

మొదటిపేజీ తరువాయి – ప్రారంభించి, రాష్ట్రాన్ని చెత్త రహితంగా మార్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

**నా జీవితాశయం ఇదే.. నాలుగు కార్యక్రమాలే నా ప్రాధాన్యం**

ప్రజల అభిమానాన్ని చూస్తుంటే ఎంత కష్టపడినా తక్కువేననిపిస్తోందని చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "నా మనసుకు దగ్గరైన నాలుగు కార్యక్రమాలు ఉన్నాయి. మొదటిది రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర. రెండోది నెల మొదటి తారీఖున పేదలకు పింఛన్లు అందించి వారి బాగోగులు తెలుసుకోవడం. మూడోది జనాభా నియంత్రణ పేరుతో గతంలో జరిగిన పొరపాటును సరిదిద్ది, పిల్లల్ని సంపదగా భావించడం. అందుకే మూడో బిడ్డకు రూ.30,000, నాలుగో బిడ్డకు రూ.40,000 అందిస్తున్నాం. నాలుగోది, గొడ్డలి పార్టీ నాశనం చేసిన భూ రికార్డులను బ్లాక్‌చైన్ టెక్నాలజీతో ప్రక్షాళన చేసి, 2027 మార్చి నాటికి భూతగాదాలు లేని రాష్ట్రంగా మార్చడం" అని తన లక్ష్యాలను వివరించారు.

**స్వచ్ఛాంధ్ర ఉద్యమం.. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ప్రారంభం**

స్వచ్ఛాంధ్ర కార్యక్రమం 17వ సారి నిర్వహిస్తున్నామని, దీని ద్వారా రాష్ట్రంలో మార్పు కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. "స్వచ్ఛత అంటే రోడ్లు, ఇళ్లు శుభ్రంగా ఉండటమే కాదు, మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలి. గత ఐదేళ్లలో రాష్ట్రంలో పేరుకుపోయిన 86 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్‌ను క్లియర్ చేయడానికి 23 నెలలు పట్టింది. జూన్ నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చేసే బాధ్యత మాది" అని హామీ ఇచ్చారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు, వ్యర్థాల సేకరణకు 'స్వచ్ఛ రథం', పాఠశాలల్లో 'నెట్ జీరో' విధానం వంటి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల పాటు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.

**ఉత్తరాంధ్ర నుంచి వలసలు కాదు.. ఉత్తరాంధ్రకే వలసలు రావాలి**

ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. "ఒకప్పుడు దేశంలో ఏ నగరానికి వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉండేది. ఈ పరిస్థితి మారాలి. ఉత్తరాంధ్ర నుంచి వలసలు పోవడం కాదు, ఉత్తరాంధ్రకే వలసలు రావాలి. ఇదే నా సంకల్పం" అని ఆయన స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్, మూలపేట పోర్ట్, డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలతో ఉత్తరాంధ్ర దశ, దిశ మారుతోందన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులైన మధ్యవలస స్టేజ్-2, హీరమండలం ఎత్తిపోతల, వంశధార, జంఝావతి ప్రాజెక్టులను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని క్యాలెండర్ ప్రకటించారు. 60 ఏళ్ల కల అయిన నేరేడి బ్యారేజ్‌ను ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**అవార్డుల అభినందనలు.. నరసన్నపేటకు వరాలు**

జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీలుగా నిలిచి అవార్డులు సాధించిన అధికారులను, ప్రజాప్రతినిధులను చంద్రబాబు వేదికపై నుంచి అభినందించారు. దేశంలోనే 8 అవార్డులు సాధించి పంచాయతీరాజ్ శాఖ నంబర్ వన్‌గా నిలిచిందని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే రమణమూర్తి విజ్ఞప్తి మేరకు, నరసన్నపేటలోని రాజుల చెరువు ఆధునికీకరణ, ఓల్డ్ ఎన్హెచ్ రోడ్డు విస్తరణ, శ్రీముఖలింగం ఆలయ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించడం వంటి పలు అభివృద్ధి పనులకు అక్కడికక్కడే ఆమోదం తెలిపారు. ఎర్రన్నాయుడు పార్క్ కేసును పరిష్కరించే బాధ్యతను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు అప్పగించారు.

**లెక్కలతోనే నా పాలన.. అధికారులకు మార్కులు, క్లాసులు**

తన ప్రసంగంలో భాగంగా ముఖ్యమంత్రి, శ్రీకాకుళం జిల్లా అధికారుల పనితీరుపై డేటాతో సహా సమీక్ష నిర్వహించారు. "50 ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి రాష్ట్ర సగటు 72.96% ఉండగా, శ్రీకాకుళం జిల్లాలో 75.2% ఉండటం అభినందనీయం" అని కలెక్టర్‌ను, అధికార యంత్రాంగాన్ని ప్రశంసించారు. రీ-సర్వే, తాగునీరు, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ వంటి విభాగాల్లో మెరుగైన పనితీరు కనబరిచిన వారిని అభినందిస్తూనే, ఆర్టీసీ బస్ సర్వీసులు, గంజాయి నియంత్రణ, సీఎం రిలీఫ్ ఫండ్ అమలులో వెనుకబడిన శాఖల అధికారులను హెచ్చరించారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**గొడ్డలి పార్టీతో జాగ్రత్త.. విధ్వంసం, అభివృద్ధికి తేడా ఇదే**

గత ప్రభుత్వ పాలనను 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణిస్తూ చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "అధికారం అంటే విధ్వంసం కాదు, ప్రజల జీవితాలను మార్చే అవకాశం. గత ఐదేళ్లు ప్రభుత్వ టెర్రరిజం, కబ్జాలు, అరాచకాలతో ఉత్తరాంధ్ర అభివృద్ధి కుంటుపడింది. బాబాయ్‌ని గొడ్డలితో చంపి, ఆ నింద నాపై వేసి ఎన్నికల్లో గెలిచారు. అలాంటి వారి కొత్త నాటకాలతో మళ్లీ వస్తారు, జాగ్రత్తగా ఉండాలి" అని ప్రజలను హెచ్చరించారు. విధ్వంసానికి, అభివృద్ధికి మధ్య ఉన్న తేడాను గమనించి, రాష్ట్ర భవిష్యత్తు కోసం అభివృద్ధికి అండగా

# భోజ్‌శాల తీర్పు బాబ్రీ మసీదు తీర్పులాంటిదే

మొదటిపేజీ తరువాయి – హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఒవైసీ మాట్లాడారు. బాబ్రీ మసీదు కేసులో మాదిరిగానే 'ఆస్థ' (నమ్మకం) ఆధారంగానే ఈ తీర్పు కూడా వెలువడిందని ఆయన విమర్శించారు. "బాబ్రీ మసీదు కేసులో ముస్లింల ఆధీనంలో స్థలం లేదని కోర్టు చెప్పింది. కానీ భోజ్‌శాల విషయంలో మాత్రం శుక్రవారం వరకు ముస్లింల ఆధీనంలోనే ఉంది. అక్కడ ముస్లింలు 700 ఏళ్లుగా నమాజ్ చేస్తున్నారు" అని ఆయన గుర్తుచేశారు. బాబ్రీ మసీదు తీర్పు వెలువడినప్పుడే తాను ఒక విషయం చెప్పానని, 'ఆస్థ' ఆధారంగా ఇచ్చే తీర్పులు ఇలాంటి మరిన్ని వివాదాలకు తలుపులు తెరుస్తాయని హెచ్చరించానని ఒవైసీ అన్నారు. రెండు కేసుల్లో ఇచ్చిన ఊరట కూడా ఒకే విధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ తీర్పు రాజ్యాంగ విలువలకు అనుగుణంగా లేదని, ఒక మతం హక్కులను హరిస్తూ మరో మతానికి అనుకూలంగా తీర్పులివ్వడం ఆందోళనకరమని వ్యాఖ్యానించారు. చారిత్రక ఆధారాలను విస్మరించారని ఆరోపిస్తూ "1935 నాటి ధార్ స్టేట్ గెజిట్, 1985 నాటి వక్ఫ్ రిజిస్ట్రేషన్, ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టం-1991 వంటి కీలక అంశాలను కోర్టు పట్టించుకోలేదు. ఈ వాస్తవాలన్నింటినీ సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుని న్యాయం చేస్తుందని ఆశిస్తున్నాను" అని ఒవైసీ తెలిపారు. 1951లోనే ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) ఇది మసీదు అని, ఇక్కడ కేవలం ముస్లింలు మాత్రమే నమాజ్ చేసుకోవాలని, ఇతర మతాల ప్రార్థనలకు అనుమతి లేదని ఉత్తర్వులు ఇచ్చిందని ఆయన వివరించారు. అసలు అది ఆలయం కాదని, రాజా భోజ్ సంస్కృత విద్యను ప్రోత్సహించిన ఒక

'గురుకులం' అని శాసనాలు చెబుతున్నాయని ఒవైసీ పేర్కొన్నారు. "ప్రజాస్వామ్య దేవాలయం అని మనం పార్లమెంట్‌ను పిలుస్తాం. అంతమాత్రాన అది పూజలు చేసే స్థలం కాదు. అలాగే అదీ ఒక గురుకులం మాత్రమే" అని ఆయన పోల్చారు. ఈ కేసులో పిటిషనర్లతో నరేంద్ర మోదీ ప్రభుత్వం, ఏఎస్ఐ కుమ్మక్కయ్యాయని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్

14, 12లను ఉల్లంఘించడమేనని ఒవైసీ తీవ్ర ఆరోపణలు చేశారు. 1995లో ధార్‌లోని కొందరు ముస్లిం పెద్దలు మసీదులో మంగళవారం, బసంత్ పంచమి రోజుల్లో పూజలకు అనుమతిస్తూ ఒప్పందం చేసుకోవడం చారిత్రక తప్పిదమని ఆయన అభిప్రాయపడ్డారు.

# 'ఇన్‌స్టాగ్రామ్ అమ్మాయిల కోసమే'

మొదటిపేజీ తరువాయి – రచ్చకు దారితీశారు. సోషల్ మీడియాలో ప్రజల అలవాట్లు, వారి జీవితంలోని వివిధ దశలు ఎలా ప్రతిబింబిస్తాయనే అంశంపై ఓ వైరల్ థ్రెడ్ నడుస్తోంది. అందులో ఫొటోలు పెట్టడం, రీల్స్ చేయడం, వంట ఫొటోలు షేర్ చేయడం వంటి పనులపై జోకులు పేలాయి. ఈ చర్చలోకి ఎంటర్ అయిన మస్క్.. ఇన్‌స్టాగ్రామ్ అమ్మాయిల కోసమే అంటూ కామెంట్ చేశారు. అంతటితో ఆగకుండా "కొంతమంది మగవాళ్లు తమ ఇన్‌స్టా ప్రొఫైల్స్ నాకు పంపుతూ ఉంటారు. వాళ్లేమైనా లింగమార్పిడి చేయించుకుంటున్నారా" అనిపిస్తుంది అంటూ వివాదానికి తెరతీశారు. దీంతో ఆయనపై నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. మస్క్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇది మొదటిసారేం కాదు. ఆయనకు సోషల్ మీడియాలో యూజర్లను రెచ్చగొట్టడం (రేజ్ బైటింగ్) బాగా అలవాటు. అలాగే లింగమార్పిడిపైనా ఆయనకు కొన్ని కచ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయి. అయితే తన 'ఎక్స్' ప్లాట్‌ఫామ్‌ను ప్రమోట్ చేసుకోవడంలో భాగంగానే ఆయన ఇన్‌స్టాపై అక్కసు వెళ్లగక్కుతారనే విమర్శలు ఉన్నాయి.


# మళ్లీ యుద్ధానికి సిద్ధమవుతున్న ట్రంప్..

మొదటిపేజీ తరువాయి – ఈ కథనం ప్రకారం. బీజింగ్ నుంచి వచ్చే సమయంలోనే ఇరాన్ శాంతి ప్రతిపాదనలను ట్రంప్ పూర్తిగా తిరస్కరించారు. "నేను ఆ ప్రతిపాదనను చూశాను. అందులో మొదటి వాక్యమే నాకు నచ్చలేదు. అందుకే దాన్ని పక్కన పడేశాను" అని ట్రంప్ మీడియాతో అన్నారు. వచ్చే వారంలోనే ఇరాన్‌పై దాడులు జరిగే అవకాశం ఉంది. అందుకోసం అమెరికా, ఇజ్రాయెల్ దళాలు చరిత్రలోనే అతిపెద్ద ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు పశ్చిమాసియా నిఘా వర్గాలు చెబుతున్నాయి. గత నెలలో కుదిరిన కాల్పుల విరమణ ముగిసిన తర్వాత 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'ని కొత్త పేరుతో తిరిగి ప్రారంభించేందుకు అమెరికా రక్షణ శాఖ సిద్ధమవుతోంది. హర్మూజ్‌ను మూసివేస్తే ఇరాన్ వ్యాపారాలన్నీ మూతపడతాయని ట్రంప్ పేర్కొన్నారు. గత రెండు వారాలుగా జలసంధి మూతపడడం వల్ల ఇరాన్‌కు రోజుకు 500 మిలియన్ డాలర్ల నష్టం జరుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. షీ జిన్‌పింగ్‌తో జరిగిన చర్చల్లో ఇరాన్ దగ్గర అణ్వస్త్రాలు ఉండొద్దనే విషయంలో చైనా తమతో ఏకీభవించిందని ట్రంప్ తెలిపారు. హర్మూజ్‌ను తెరిచి ఉంచాలని ఇరు దేశాలు కోరుకుంటున్నట్లు చెప్పారు. అయితే ఇరాన్‌పై ఒత్తిడి తీసుకురావాలని మాత్రం తాను జిన్‌పింగ్‌ను కోరలేదని వెల్లడించారు.

# సీఎం విజయ్ వద్ద కీలక బాధ్యతలు

మొదటిపేజీ తరువాయి – ఉంచుకుని, ఆయన నమ్మకస్తుడు, సీనియర్ టీవీకే నాయకుడు కేవీ సెంగొట్టయ్యన్‌ను ఆర్థిక మంత్రిగా నియమించారు. అంతే కాకుండా మొత్తంగా 10 మంది మంత్రులకు శాఖల్ని కేటాయించారు. తమిళనాడు తొమ్మిదవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది రోజులకే సీఎం విజయ్ దశలవారీ తనతో సహా 10 మంది మంత్రులకు శాఖలు కేటాయించారు. తమిళ వెట్రి కళగం (టీవీకే) అధినేత హోం మంత్రిత్వ శాఖను తన వద్ద ఉంచుకున్నారు. ప్రజా, సాధారణ పరిపాలన, పోలీస్, మహిళా, యువజన సంక్షేమ శాఖల బాధ్యతలను కూడా ఆయనే చూసుకుంటారు. విజయ్‌కు సన్నిహితుడైన 78 ఏళ్ల కేవీ సెంగొట్టయ్యన్‌కు ఆర్థిక శాఖను కేటాయించారు. కేజీ అరుణ్‌రాజ్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖను నిర్వహిస్తారని లోక్ భవన్ ఒక ప్రకటనలో తెలిపింది. అదే సమయంలో, ఎన్ ఆనంద్‌ను గ్రామీణాభివృద్ధి, జలవనరుల శాఖ మంత్రిగా నియమించారు. ఇటీవల జరిగిన తమిళనాడు ఎన్నికల్లో విల్లివాక్కం స్థానం నుంచి పోటీ చేసిన మంత్రి ఆదవ్ అర్జునకు ప్రజా పనులు, క్రీడలు, అభివృద్ధి శాఖలను కేటాయించారు. అదే విధంగా, పి. వెంకటరమణన్‌కు ఆహారం, పౌర సరఫరాల శాఖను కేటాయించారు. ఆర్. నిర్మల్‌కుమార్ ఇంధన, న్యాయ శాఖలను చేపట్టనుండగా, రాజమోహన్‌ను పాఠశాల విద్యాశాఖ మంత్రిగా నియమించారు. మరోవైపు, టి.కె. ప్రభు, ఎస్. కీర్తనలకు వరుసగా సహజ వనరులు, పర్యాటక శాఖలను కేటాయించినట్లు లోక్‌భవన్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. మంత్రులకు శాఖలు కేటాయింపుతో పాలన మరింత స్పీడ్ గా సాగుతుందని చెప్పుకొచ్చారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్



మొదటిపేజీ తరువాయి – రేవంత్ సర్కార్ ప్రభుత్వ ఉద్యోగులకు అదిరిపోయే శుభవార్త చెప్పేందుకు రెడీ అవుతోంది. వారంలో ఐదు రోజులు మాత్రమే పనిదినాలు దిశగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కేంద్రం ఇచ్చిన పిలుపు మేరకు ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా వారంలో ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు కోరాయి. ఈ మేరకు నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. సెక్రటేరియేట్‌లో సీఎస్ అధ్యక్షతన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ భేటీలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఆర్సీ, బదిలీలు, వివిధ విభాగాల సమస్యలపై సీఎస్‌కు వినతి పత్రాలు అందజేశారు. అదే సమయంలో అంతర్జాతీయ, జాతీయ పరిస్థితులకు అనుగుణంగా ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలని కోరారు. వారి విజ్ఞప్తిపై సీఎస్ కె. రామకృష్ణారావు స్పందిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం వారంలో ఐదు రోజుల పని విధానాన్ని పరిశీలిస్తామని చెప్పారు. అదే విధంగా... జూన్ 2 లోపే రెండో పీఆర్సీని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, ఉద్యోగుల క్యాష్‌లెస్ పథకంతో తక్షణమే నగదు రహిత వైద్యం అందించాలని సీఎస్‌ను ఉద్యోగ సంఘాల నేతలు కోరారు. ఈ సందర్భంగా సీఎస్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ.. జూన్ 2 నుంచి నగదు రహిత హెల్త్ స్కీమ్‌ను అమలు చేస్తామని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులన్నింటిని 100 రోజుల్లోపు చెల్లించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. కొత్త హెల్త్ స్కీమ్ కోసం ఉద్యోగుల మూలవేతనంలో 1.5 శాతం వాటా, అంతే మొత్తంలో ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌తో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ట్రస్ట్ ఆధ్వర్యంలో నడిపిస్తామన్నారు. రెండో పీఆర్సీ నివేదిక తుది దశకు చేరిందని, అది అందగానే ఉద్యోగ సంఘాలతో మరోసారి భేటీ అవుతామని చెప్పారు. నెల రోజుల్లో పీఆర్సీ కమిటీ రిపోర్టు తెప్పించుకుంటామని సీఎస్ హామీ ఇచ్చినట్టు ఉద్యోగ సంఘాల నేతలు పేర్కొన్నారు.


నిజం
దృష్టి తెలుగు న్యూస్
ఆదివారం 17-05-2026

# విరోష్ కపుల్ గ్లోబల్ రికార్డ్ ఇన్ స్టాలో ఏకంగా



సోషల్ మీడియాలో ఆ రేంజ్ లో రెస్పాన్స్ రావడం వెనుక విజయ్- రష్మిక జంటకు ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ప్రధాన కారణంగా కనిపిస్తోంది. టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోడీ సోషల్ మీడియాలో మరోసారి సెన్సేషన్ క్రియేట్ చేసింది. అభిమానులు ప్రేమగా విరోష్ అంటూ పిలుచుకునే ఆ జంట కలిసి చేసిన లేటెస్ట్ ఎయిర్ బీఎన్ బీ కపుల్ యాడ్ ఇప్పుడు ఇన్ స్టాగ్రామ్ లో రికార్డు స్థాయిలో రెస్పాన్స్ అందుకుంటోంది. ఆ యాడ్ కు ఇప్పటికే 9.1 మిలియన్లకు పైగా లైక్స్ రావడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక లైకులు సాధించిన యాడ్ పోస్టుల్లో రెండో స్థానంలో నిలిచింది. ఇక ఫస్ట్ ప్లేస్ లో కూడా ఇదే జంట చేసిన యాడ్ ఉండటం మరింత ఆసక్తికరంగా మారింది. విజయ్- రష్మిక కలిసి చేసిన మాన్యవార్ వెడ్డింగ్ క్యాంపెయిన్ యాడ్ గతంలో 11.5 మిలియన్లకు పైగా లైక్స్ సాధించి గ్లోబల్ రికార్డు సృష్టించింది. ఆ యాడ్ కు 104 మిలియన్లకు పైగా వ్యూస్ రావడం అప్పట్లో పెద్ద చర్చనీయాంశమైంది. అంతేకాదు, ప్రపంచ ఫుట్ బాల్ దిగ్గజాలు లియోనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో కలిసి చేసిన లూయిస్ విట్టన్ యాడ్ పోస్టుకు వచ్చిన లైక్స్ కంటే విరోష్ చేసిన యాడ్ కు ఎక్కువ రెస్పాన్స్ రావడం హాట్ టాపిక్ గా మారింది. సోషల్ మీడియాలో ఆ రేంజ్ లో రెస్పాన్స్ రావడం వెనుక విజయ్- రష్మిక జంటకు ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా వీరిద్దరి మధ్య ఉన్న రిలేషన్ సోషల్ మీడియాలో అనేక చర్చలు జరిగాయి. అయితే వ్యక్తిగత విషయాలపై పెద్దగా స్పందించకుండా తమ కెమిస్ట్రీతోనే అభిమానులను ఆకట్టుకుంటూ వచ్చారు. రీసెంట్ గా మ్యారేజ్ చేసుకుని ఇప్పుడు తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. విజయ్ దేవరకొండ ప్రస్తుతం దర్శకుడు రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న రౌడీ జనార్దన్ చిత్రంలో నటిస్తున్నారు. మరోవైపు దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ రూపొందిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా రణబాలిలో రష్మిక మందన్నతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. ఆ సినిమాపై ఆడియన్స్ లో ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. గతంలో వారిద్దరూ కలిసి గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలు చేసిన విషయం తెలిసిందే. అటు రష్మిక మందన్నా కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. బాలీవుడ్ లో షాహిద్ కపూర్ తో కలిసి కాక్ టెయిల్-2లో నటిస్తుండగా, తెలుగులో మైసా చిత్రంలో కనిపించనున్నారు. పాన్ ఇండియా రేంజ్ లో వరుస అవకాశాలు అందుకుంటూ ఆమె కెరీర్ జోరుగా సాగుతోంది. సినిమాల పరంగా ఎవరికి వారు బిజీగా ఉన్నప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఆ జంటకు ఉన్న క్రేజ్ ఏ మాత్రం తగ్గడం లేదు. ఇప్పుడు ఎయిర్ బీఎన్ బీ యాడ్ తో మరో గ్లోబల్ రికార్డ్ నమోదవడంతో విరోష్ జోడీ పేరు మరోసారి ట్రెండింగ్ లోకి వచ్చింది.

# రామ్ చరణ్ 'పెద్ది'.. బీటౌన్ పై సీరియస్ గా ఫోకస్ చేశారా?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న పాన్ ఇండియా మూవీ పెద్దిపై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తున్న ఆ స్పోర్ట్స్ డ్రామా ఇప్పటికే టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారగా.. ఇప్పుడు మూవీ టీమ్ ఫోకస్ మొత్తం నార్త్ ఇండియా మార్కెట్ పై పడినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ మార్కెట్ ను టార్గెట్ చేస్తూ భారీ ప్రమోషన్ ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన రామ్ చరణ్ పహిల్వాన్ గ్లింప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. గ్రామీణ నేపథ్యంలో రూపొందుతున్న ఆ సినిమాలో చరణ్ మాస్ అవతార్ లో కనిపించనున్నారని తెలుస్తోంది. రెండు సార్లు వాయిదా పడిన తర్వాత ఆ సినిమాను జూన్ 4న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇక మే 18న ట్రైలర్ రిలీజ్ చేయనున్నట్లు అధికారిక ప్రకటన రావడంతో అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. అయితే ఈసారి పెద్ది టీమ్ సాధారణ ప్రమోషన్లతో ఆగిపోవడం లేదు. నార్త్ ఇండియా ప్రేక్షకులను గట్టిగా ఆకట్టుకునేలా స్పెషల్ స్ట్రాటజీతో ముందుకు వెళ్తోందని సమాచారం. ముఖ్యంగా ఆ సినిమా నార్త్ ఇండియా థియేట్రికల్ రైట్స్ ను జియో స్టూడియోస్ దక్కించుకోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. హిందీతో పాటు తెలుగు వెర్షన్ హక్కులూ జియో స్టూడియోస్ తీసుకోవడం విశేషం. బాలీవుడ్ మార్కెట్ లో భారీ స్థాయిలో సినిమాను రిలీజ్ చేయడానికి జియో స్టూడియోస్ సిద్ధమవుతోందని తెలుస్తోంది. అందుకే ట్రైలర్ లాంచ్ ను కూడా ముంబైలో గ్రాండ్ గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. అంతేకాదు.. ట్రైలర్ ఈవెంట్ తర్వాత భోపాల్ లో భారీ మ్యూజికల్ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. దీన్ని బట్టి చూస్తే పెద్దిని కేవలం సౌత్ మూవీగా కాకుండా నిజమైన పాన్ ఇండియా బ్రాండ్ గా నిలబెట్టాలని టీమ్ భావిస్తున్నట్లు అర్థమవుతోంది. ఎందుకంటే పెద్ది భారీ బడ్జెట్ మూవీ కనుక.. నార్త్ వసూళ్లు చాలా కీలకం. ముఖ్యంగా ఓపెనింగ్స్ పెద్ద ఎత్తున ఉంటే.. సినిమాకు బాగా కలిసి వస్తుంది. అందుకే మేకర్స్ బీటౌన్ పై సీరియస్ గా ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులు రూ.163 కోట్లకు సేల్ అయినట్లు తెలుస్తుండగా.. ఈజీగా రికవరీ అవుతుందని భావిస్తున్నారట. అందుకే నార్త్ పై ఎక్కువ దృష్టి పెట్టారని టాక్. ఇక సినిమా క్యాస్టింగ్ కూడా నార్త్ మార్కెట్ లో కలిసొచ్చే అంశంగా కనిపిస్తోంది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా.. బొమన్ ఇరానీ, దివ్యేందు వంటి నటులు ఉండటం హిందీ ప్రేక్షకులకు కూడా కనెక్ట్ అయ్యే అవకాశం ఉంది. ఆస్కార్ విజేత రెహమాన్ సంగీతం అందిస్తుండటం సినిమాకు మరో ప్లస్ గా మారింది. ఏదేమైనా పెద్ది విషయంలో మూవీ టీమ్ చాలా ప్లాన్డ్ గా ముందుకెళ్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా నార్త్ మార్కెట్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం.. ముంబైలో ప్రమోషన్స్ ప్లాన్ చేయడం.. జియో స్టూడియోస్ భాగస్వామ్యం కావడం చూస్తుంటే.. ఈసారి చరణ్ బాలీవుడ్ బాక్సాఫీస్ పైనా గట్టిగానే ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తోంది.

# ఆధ్యాత్మిక మార్గంలో సినీ తారలు!




సినిమా రంగం అంటేనే నిరంతరం షూటింగ్‌లు, గ్లామర్, ప్రయాణాలతో కూడిన ఉరుకుల పరుగుల జీవితం. వెండితెరపై మెరిసే తారలు వృత్తిపరమైన బాధ్యతలతో ఎంత బిజీగా ఉన్నా? మనశ్శాంతి కోసం ఆధ్యాత్మికతకు పెద్దపీట వేస్తుంటారు. ఇటీవల కాలంలో టాలీవుడ్, బాలీవుడ్ భామలు వరుసగా పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. మొక్కులు తీర్చుకోవడమే కాకుండా అంతర్గత ప్రశాంతత కోసం, వ్యక్తిగత సవాళ్లను ఎదుర్కొనే శక్తి కోసం దైవ చింతనను ఆశ్రయించడం పరిపాటిగా మారింది. ఈ క్రమంలోనే మిల్కీ బ్యూటీ తమన్నా, యువ నటి సారా అర్జున్ కలిసి మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని మహాకాళేశ్వర ఆలయాన్ని సందర్శించారు. అక్కడ అత్యంత పవిత్రమైన భస్మహారతి సేవలో పాల్గొని శివుని ఆశీస్సులు అందుకున్నారు. తెల్లవారుజామునే జరిగే ఈ విశిష్ట పూజలో పాల్గొన్న ఇద్దరు సాధారణ భక్తుల మాదిరిగానే సంప్రదాయ దుస్తుల్లో కనిపించి అందరినీ ఆకట్టుకున్నారు. విజయవంతమైన కెరీర్‌ను కొనసాగిస్తున్నా? దైవ దర్శనం తమకు ఎంతో సానుకూల శక్తిని అందిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్టార్ హీరోయిన్ సమంత జీవితంలోని క్లిష్ట పరిస్థితుల్లో ఆధ్యాత్మికతనే బలమైన ఆసరాగా చేసుకున్నారు. అనారోగ్య సమస్యలు, వ్యక్తిగత ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు భక్తి మార్గాన్ని ఎంచుకున్నారు. ఆలయాలను దర్శించడమే కాకుండా, ధ్యానం, యోగా , ఆధ్యాత్మిక ప్రసంగాల ద్వారా తనను తాను కొత్తగా ఆవిష్కరించుకుంటున్నారు. సమంత అనుసరిస్తున్న ఈ జీవనశైలి ఆమె అభిమానులకు కూడా ఒక స్ఫూర్తినిస్తోంది. ఎన్ని సమస్యలు ఎదురైనా ఆధ్యాత్మిక బలం ఉంటే ధైర్యంగా ముందుకు సాగొచ్చని నిరూపిస్తున్నారు. తెలుగు సినిమా రంగంలో నేటి క్రష్ శ్రీలీల సైతం భక్తి భావంలో ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. వరుస సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడుపుతున్న అమ్మడు ఇటీవల తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీనివాసుని పాదాల చెంత గడపడం వల్ల తనకు ఎనలేని ప్రశాంతత లభిస్తుందని భావిస్తారు. ఆధునిక కాలంలో కూడా సంస్కృతి, సంప్రదాయాలకు విలువ ఇస్తూ సమయం దొరికినప్పుడల్లా పుణ్యక్షేత్రాలకు వెళ్లే యువతరం తారల ధోరణి మెచ్చుకోదగ్గదిగా ఉంది. బాలీవుడ్ నటి జాన్వి కపూర్ తల్లి దివంగత శ్రీదేవి వారసత్వాన్ని ఆధ్యాత్మికంగానూ కొనసాగిస్తున్నారు. శ్రీదేవికి తిరుమల వెంకన్నపై ఉన్న అచంచలమైన భక్తిని పుణికిపుచ్చుకున్న జాన్వి ప్రతి ఏటా తిరుమల కొండకు చేరుకుంటారు. తన పుట్టినరోజు లేదా ముఖ్యమైన సినిమాల ప్రారంభోత్సవాల సమయంలో తిరుపతి వెళ్లడం ఆచారంగా మార్చుకున్నారు. తల్లి బాటలో నడుస్తూ దక్షిణాది సంప్రదాయాలను పాటిస్తున్న జాన్వి తీరు నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది. సినీ ప్రపంచం వెలుపల ఈ తారలు కూడా సామాన్యుల లాగే ప్రశాంతతను కోరుకుంటున్నారు. కెమెరా ముందు ఎన్ని పాత్రలు పోషించినా? దైవ సన్నిధిలో లభించే ఆనందం వెలకట్టలేనిదని అంతే బలంగా నమ్ముతారు. గ్లామర్ పరిశ్రమలో ఎన్ని ఆకర్షణలు ఉన్నా? ఆధ్యాత్మిక మార్గమే మనిషికి నిజమైన వికాసాన్ని ఇస్తుందని నటీమణులు నిరూపిస్తున్నారు. ఈ భక్తి ప్రయాణం వారికి వృత్తిపరంగానే కాకుండా వ్యక్తిగతంగానూ ఎంతో పరిణతిని అందిస్తోంది.



# స్టార్ హీరోయిన్ రేంజ్ ఇలా కూడా రెట్టింపే!



ఏ నటికైనా స్టార్‌డమ్ అనేది వారు చేసే సినిమాల విజయంపై ఆధారపడి ఉంటుంది. కానీ చెన్నై బ్యూటీ త్రిష విషయంలో మాత్రం తాజా పరిణామాలు ఓ కొత్త కోణాన్ని ఆవిష్కరించాయి. గత కొంతకాలంగా త్రిష చాలా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తోంది. ఆమె కెరీర్ ముగిసిపోయిందనుకున్న సమయంలో -పొన్నియిన్ సెల్వన్- , -లియో- వంటి చిత్రాలతో మళ్ళీ ఫామ్‌లోకి వచ్చింది. అయితే ఇప్పుడు ఆమె క్రేజ్ సినిమాలకు మించి రాజకీయ రంగు పులుముకోవడం విశేషం.ఇటీవల తమిళనాడు రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తూ దళపతి విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఈ చారిత్రాత్మక వేడుకకు త్రిష హాజరుకావడం చర్చనీయాంశమైంది. కేవలం ఒక అతిథిగా మాత్రమే కాకుండా విజయ్ కుటుంబ సభ్యులతో ఆమె ఎంతో సాన్నిహిత్యంగా మెలుగుతూ కనిపించడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. ముఖ్యంగా విజయ్ తల్లి శోభను త్రిష ఆత్మీయంగా హత్తుకున్న వీడియోలు వైరల్ కావడంతో ఆమె స్టార్‌డమ్ ఒక్కసారిగా రెట్టింపయ్యింది. విజయ్ , త్రిషల ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీకి కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. -గిల్లి- నుంచి -లియో- వరకు ఇద్దరు తిరుగులేని జోడీ. బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డులను సృష్టించిన కాంబినేషన్ అది. ప్రస్తుతం విజయ్ రాజకీయాల్లో అఖండ విజయం సాధించి రాష్ట్ర పగ్గాలు చేపట్టడంతో? ఆయనకు అత్యంత ఆప్తురాలిగా త్రిషకు లభిస్తున్న గౌరవం ఆమె ఇమేజ్‌ను మరింత పెంచింది. నెటిజన్లు సైతం త్రిషను రియల్ లైఫ్ క్వీన్ అంటూ కొనియాడుతున్నారు. ఏ నటికీ లేని విధంగా ఒక ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార వేడుకలో త్రిష సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలవడం ఆమె డిమాండ్‌ను అమాంతం పెంచేసింది. సినిమా అవకాశాల విషయానికొస్తే? త్రిష ప్రస్తుతం సూర్య సరసన -కరుప్పు- , చిరంజీవి సరసన -విశ్వంభర- వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఈ చిత్రాలు విడుదలకు సిద్ధమవుతున్న తరుణంలో, విజయ్ రాజకీయ విజయంతో ఆమెకు వస్తోన్న పాపులారిటీ ఈ సినిమాల బిజినెస్‌పై కూడా ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. నిర్మాతలు కూడా త్రిష ఉంటే సినిమాకు ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుందని భావిస్తున్నారు. అందుకే ఆమె పారితోషికం కూడా భారీగా పెరిగినట్లు సమాచారం. అలాగే త్రిష రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందనే ఊహాగానాలు కూడా మొదలయ్యాయి. విజయ్ పార్టీ తమిళగ వెట్రి కళగం తరుపున ఆమె ప్రచారానికి రావొచ్చు లేదా భవిష్యత్తులో ఏదైనా బాధ్యత తీసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ రాజకీయ పరిణామాలు త్రిషను నటిగానే కాకుండా పవర్‌ఫుల్ పర్సనాలిటీగా మార్చాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో త్రిషకు ఉన్న ఫాలోయింగ్ , ఆమెపై జరుగుతున్న చర్చ చూస్తుంటే? త్రిష రేంజ్ సినిమాలకు అతీతంగా మారుతోందని చెప్పొచ్చు.

# బన్నీతో జోడీగా?

మంగళూరు సోయగం పూజాహెగ్డేకు తెలుగులో మళ్లీ మంచి రోజులొచ్చాయి. గతకొంతకాలంగా ఇక్కడ భారీ హిట్‌కోసం ఎదురుచూస్తున్న ఈ భామ అందుకు తగినట్లుగానే ఆచితూచి అడుగులు వేస్తున్నది. ఇప్పటికే ఆమె దుల్కర్ సల్మాన్‌తో కలిసి ఓ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం అల్లు అర్జున్‌తో ఈ సొగసరి ముచ్చటగా మూడోసారి జోడీకట్టబోతున్నట్లు వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం సైంటిఫిక్ ఫిక్షన్ 'రాకా'లో నటిస్తున్నారు అల్లు అర్జున్. దీని తర్వాత లోకేష్ కనకరాజ్ డైరెక్షన్‌లో సినిమా చేయాల్సి ఉంది. ఈ సినిమా ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నది. ఇందులో పూజాహెగ్డే కథానాయికగా ఖరారయ్యే ఛాన్స్ ఉందని ఫిల్మ్‌నగర్ టాక్. ఇప్పటికే బన్నీ-పూజాహెగ్డే కలిసి 'డీజే' 'అల వైకుంఠపురములో' చిత్రాల్లో నటించిన విషయం తెలిసిందే. వీరిద్దరికి హిట్‌పెయిర్‌గా గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో మూడోసారి ఈ జంట జోడీ కట్టనుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

ప్రస్తుతం సైంటిఫిక్ ఫిక్షన్ 'రాకా'లో నటిస్తున్నారు అల్లు అర్జున్.